నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence 02.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
6 డిసెంబర్ 2023
పేజీలు 8

**'హరిగఢ్'గా మారనున్న అలీగఢ్**

ఉత్తరప్రదేశ్‌లోని బీజేపీ ప్రభుత్వం అలీగఢ్ పేరును 'హరిగఢ్'గా మార్చనున్నది. ఈ మేరకు అలీగఢ్ మున్సిపల్ కార్పొరేషన్ నవంబర్ 6న ఓ తీర్మానాన్ని ఆమోదించి, సంబంధిత ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వానికి పంపింది. నగరం పేరు మార్చాలనే డిమాండ్ దీర్ఘకాలంగా ఉందని మేయర్ ప్రశాంత్ సింఘాల్ పేర్కొన్నారు. యోగి ప్రభుత్వం గతంలో అలహాబాద్‌ను ప్రయాగ్‌రాజ్‌గా, ఫైజాబాద్ జిల్లాను అయోధ్య జిల్లాగా మారుస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.

# రోలింగ్ ప్రణాళికను వెనుకబడిన దేశాలకు సూచించింది ఎవరు?




1. **కింది వ్యాఖ్యలను చదవండి.**
ఎ. 1934లో ఎం విశ్వేశ్వరయ్య ఒక ప్రణాళికను రూపొందించి తన పుస్తకమైన 'ది ప్లాన్డ్ ఎకానమీ ఫర్ ఇండియా'లో ప్రచురించాడు
బి. జయప్రకాష్ నారాయణ్ 'సర్వోదయ ప్రణాళిక'ను 1950లో రూపొందించాడు
సి. శ్రీమన్నారాయణ అగర్వాల్ 'గాంధీయన్ ప్రణాళిక'ను 1945లో రూపొందించాడు
డి. ఎంఎన్ రాయ్ ది పీపుల్స్ ప్రణాళికను 1944లో రూపొందించాడు
**పై వ్యాఖ్యల్లో సరైనవి ఏవి?**
1) ఎ, డి 2) ఎ, బి
3) ఎ, సి 4) బి, సి

2. **ఆర్థిక, సామాజిక ప్రణాళిక అధికారాలు ఏ జాబితాలో పొందుపరిచారు?**
1) కేంద్ర జాబితా 2) రాష్ట్ర జాబితా
3) ఉమ్మడి జాబితా
4) అవశిష్ట అధికారాలు

3. **కింది ఇనుము-ఉక్కు పరిశ్రమలను జతపర్చండి.**
ఎ. రూర్కెలా 1. పశ్చిమ బెంగాల్
బి. భిలాయ్ 2. ఛత్తీస్‌గఢ్
సి. దుర్గాపూర్ 3. ఒడిశా
డి. బొకారో 4. జార్ఖండ్
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-3, బి-4, సి-2, డి-1
3) ఎ-3, బి-2, సి-1, డి-4
4) ఎ-3, బి-1, సి-2, డి-4

4. **కింది వాటిని జతపర్చండి.**
ప్రణాళిక నమూనా/వ్యూహం
ఎ.1వ ప్రణాళిక 1. హారడ్ డోమర్ నమూనా
బి. 2వ ప్రణాళి 2. పీసీ మహలనోబిస్ 4 రంగాల నమూనా
సి. 7వ ప్రణాళిక 3. వకీల్ అండ్ బ్రహ్మానంద వేతన వస్తువు నమూనా
డి. 10వ ప్రణాళిక 4. పీయూఆర్‌ఏ
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-1, బి-3, సి-2, డి-4
3) ఎ-2, బి-1, సి-3, డి-4
4) ఎ-1, బి-4, సి-3, డి-2

5. **నిర్దేశించిన సమయం కంటే ఒక సంవత్సరం ముందుగానే రద్దు చేసిన ప్రణాళిక ఏది?**
1) 2వ 2) 4వ 3) 5వ 4) 6వ

6. **కింది వాటిని జతపర్చండి.**
పంచవర్ష ప్రణాళిక ప్రధాన లక్ష్యం
ఎ. 11వ 1. భారీ పరిశ్రమల అభివృద్ధి
బి. 8వ 2. పేదరిక నిర్మూలన
సి. 5వ 3. సమ్మిళిత వృద్ధి
డి. 2వ 4. మానవ వనరుల అభివృద్ధి
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-3, బి-4, సి-1, డి-2
3) ఎ-3, బి-2, సి-1, డి-4
4) ఎ-3, బి-4, సి-2, డి-1

7. **కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
ప్రణాళిక కాలం
ఎ. 2వ 1956-61
బి. 3వ 1961-66
సి. 4వ 1966-71
డి. 1వ 1951-56
1) అన్నీ సరైనవే 2) సి, డి
3) ఎ, బి, సి 4) ఎ, బి, డి

8. **విద్యా ప్రణాళికగా గుర్తించిన ప్రణాళిక ఏది?**
1) 12వ 2) 10వ
3) 11వ 4) 9వ

9. **నీతి ఆయోగ్‌కు సంబంధించి కింది వాటిలో సరైనవి?**
ఎ. ప్రణాళిక సంఘం స్థానంలో భారత ప్రభుత్వం నీతి ఆయోగ్‌ను స్థాపించింది
బి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి ప్రక్రియలో కీలకమైన దిశాత్మకమైన, శాస్త్రీయమైన ఉత్పాదితాలను అందిస్తుంది
సి. సహకారం (కొలాబరేషన్) ద్వారా పరిజ్ఞానాన్ని నవకల్పనకు, ఎంట్రప్రెన్యూరల్ మద్దతును అందిస్తుంది
డి. నీతి ఆయోగ్ ప్రస్తుత వైస్ చైర్మన్‌గా అరవింద్ పనగరియా ఉన్నారు
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) ఎ, బి 4) ఎ, డి

10. **నీతి ఆయోగ్ 'ఇండియా ఇన్నోవేషన్ ఇండెక్స్' మూడో ఎడిషన్‌ను 2022, జూలైలో విడుదల చేశారు. కింది మూడు రాష్ట్రాలు మంచి పనితీరును కనబరిచాయి. ప్రధాన రాష్ట్రాల విభాగంలో ఆయా రాష్ట్రాలను వాటి ర్యాంకులతో జతపర్చండి?**
ఎ. హర్యానా 1. మొదటి ర్యాంక్
బి. కర్ణాటక 2. రెండో ర్యాంక్
సి. తెలంగాణ 3. మూడో ర్యాంక్
4. నాలుగో ర్యాంక్
1) ఎ-2, బి-1, సి-4
2) ఎ-3, బి-1, సి-2
3) ఎ-1, బి-4, సి-2
4) ఎ-3, బి-2, సి-1

11. **కింది ప్రవచనాల్లో సరికానిది ఏది?**
1) పార్లమెంట్ చట్టం ద్వారా నీతి ఆయోగ్‌ను ఏర్పాటు చేశారు
2) కేంద్ర క్యాబినెట్ తీర్మానం ద్వారా నీతి ఆయోగ్‌ను ఏర్పాటు చేశారు
3) నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడు- సుమన్ బేరి
4) నీతి ఆయోగ్ అధ్యక్షుడు- ప్రధాన మంత్రి

12. **నీతి ఆయోగ్ 'సామాజిక సమ్మిళిత నివేదిక-2021 ప్రకారం సామాజిక సమ్మిళిత అనేది కింది అంశాలపరంగా సమాజంలోని వెనుకబడిన వర్గాలను మెరుగుపరచడం?**
ఎ. సామర్థ్యం బి. ఆత్మగౌరవం
సి. విద్రోహం డి. అవకాశాలు
1) ఎ, బి, సి 2) సి, డి
3) ఎ, బి, డి 4) ఎ, బి, సి, డి

13. **కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
ఎ. నీతి ఆయోగ్ పాలక మండలి తొలి సమావేశం 2015, ఫిబ్రవరి 8న నిర్వహించారు
బి. నీతి ఆయోగ్ పాలక మండలి 8వ సమావేశం 2023, మే 27న నిర్వహించారు
సి. నీతి ఆయోగ్ నినాదం సబ్‌కా సాథ్ సబ్‌కా వికాస్
1) ఎ, సి 2) బి, సి
3) ఎ, బి 4) ఎ, బి, సి

14. **నీతి ఆయోగ్‌కు సంబంధించి సరైనవి ఏవి?**
ఎ. ఇది 2015లో ప్రారంభమైంది
బి. నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌ను రాష్ట్రపతి నియమిస్తాడు
సి. ఇది కేంద్రానికి, రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర పాలిత ప్రాంతాలకు తగిన సలహాలను ఇస్తుంది
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) అన్నీ సరైనవే

15. **నీతి ఆయోగ్ ఏ విషయంలో సరైన సూచనలు, విధానాల రూపకల్పనకు టాస్క్ ఫోర్స్‌లను నియమించింది?**
ఎ. కేంద్ర ప్రభుత్వ పథకాలు
బి. స్వచ్ఛ భారత్ అభియాన్
సి. నైపుణ్యాభివృద్ధి
డి. పేదరిక నిర్మూలన
ఇ. వ్యవసాయాభివృద్ధి
1) ఎ, బి, ఇ 2) సి, డి, ఇ
3) ఎ, బి, సి, డి, ఇ 4) డి, ఇ

16. **ప్రస్తుతం నీతి ఆయోగ్ సమాఖ్య కార్యనిర్వహణాధికారి ఎవరు?**
1) అమితాబ్ కాంత్
2) సింధుశ్రీ ఖుల్లర్
3) పరమేశ్వరన్ అయ్యర్
4) బీవీఆర్ సుబ్రమణ్యం

17. **కింది పథకం, ప్రారంభించిన ప్రణాళికలను జతపర్చండి.**
ఎ. సమాజాభివృద్ధి పథకం 1. 6వ ప్రణాళిక
బి. జేఎస్‌వై 2. 7వ ప్రణాళిక
సి. ఐఏవై 3. 1వ ప్రణాళిక
డి. డ్వాక్రా 4. 10వ ప్రణాళిక
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-2, బి-3, సి-1, డి-4
3) ఎ-3, బి-4, సి-2, డి-1
4) ఎ-3, బి-4, సి-1, డి-3

18. **కింది వాటిని జతపర్చండి.**
ప్రణాళిక ప్రాధాన్యం
ఎ. 5వ 1. పేదరిక నిర్మూలన
బి. 6వ 2. నిరుద్యోగ నిర్మూలన
సి. 12వ 3. సత్వర, సమ్మిళిత, సుస్థిరాభివృద్ధి
డి. 8వ 4. మానవ వనరుల అభివృద్ధి
1) ఎ-1, బి-3, సి-2, డి-4
2) ఎ-1, బి-4, సి-2, డి-3
3) ఎ-1, బి-2, సి-3, డి-4
4) ఎ-3, బి-2, సి-4, డి-1

19. **కింది వాటిలో సరికానిది గుర్తించండి.**
ఎ. ఆర్‌ఆర్‌బీలను 5వ ప్రణాళికలో ప్రవేశపెట్టారు
బి. 14 ప్రైవేటు బ్యాంకులను 6వ ప్రణాళికలో జాతీయం చేశారు
సి. మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టిన తొలి రాష్ట్రం- తమిళనాడు
డి. సూయజ్ కాలువ 2వ ప్రణాళికలో మూతపడింది
1) ఎ, బి, డి 2) ఎ, డి
3) ఎ, బి 4) బి

20. **నీటి పారుదల ప్రాజెక్టులు, నదులను జతపర్చండి.**
ఎ. నాగార్జున సాగర్ 1. సట్లెజ్
బి. భాక్రానంగల్ 2. మహానది
సి. దామోదర 3. కృష్ణానది
డి. హీరాకుడ్ 4. దామోదర
1) ఎ-3, బి-1, సి-2, డి-4
2) ఎ-3, బి-2, సి-1, డి-4
3) ఎ-1, బి-2, సి-3, డి-4
4) ఎ-3, బి-1, సి-4, డి-2

21. **ఏ పంచవర్ష ప్రణాళికలో కనీస అవసరాల పథకాన్ని ప్రవేశపెట్టారు?**
1) 4వ 2) 6వ
3) 5వ 4) 3వ

22. **కింది వాటిలో సరైన అంశాలను గుర్తించండి.**
ఎ. దేశంలో విజయవంతమైన ప్రణాళికలు- 1, 5, 6, 7, 8
బి. 2వ ప్రణాళికలో అత్యధిక పెట్టుబడి భారీ పరిశ్రమలకు కేటాయించారు
సి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని 10వ ప్రణాళికలో చేశారు
డి. హరిత విప్లవం భారతదేశంలో వార్షిక ప్రణాళికల్లో ప్రవేశపెట్టారు
1) ఎ, బి 2) బి, సి, డి
3) ఎ, సి, డి 4) అన్నీ సరైనవే

23. **కింది పంచవర్ష ప్రణాళికలు, సాధించిన వృద్ధి రేటును జతపర్చండి.**
ఎ. 1వ 1. 3.6 శాతం
బి. 3వ 2. 3.3 శాతం
సి. 8వ 3. 6.8 శాతం
డి. 12వ 4. 6.7 శాతం
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-1, బి-3, సి-2, డి-4
3) ఎ-1, బి-4, సి-3, డి-2
4) ఎ-2, బి-1, సి-3, డి-4

24. **కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
ఎ. జాతీయ ప్రణాళికలు ప్రవేశపెట్టిన తొలి దేశం- యూఎస్‌ఎస్‌ఆర్
బి. భారతదేశంలో ప్రణాళికా సంఘాన్ని 1950లో ఏర్పాటు చేశారు
సి. భారతదేశంలో జాతీయాభివృద్ధి మండలిని 1952లో ఏర్పాటు చేశారు
డి. ప్రణాళికా సంఘం స్థానంలో నీతి ఆయోగ్‌ను 2015, జనవరి 1న ఏర్పాటు చేశారు
1) ఎ, డి 2) బి, సి, డి
3) సి, డి 4) అన్నీ సరైనవే

25. **10వ పంచవర్ష ప్రణాళికలో వచ్చిన భారత్ నిర్మాణ్ యోజనలో లేని అంశాలను గుర్తించండి?**
ఎ. తాగునీరు బి. రోడ్లు
సి. గృహనిర్మాణం డి. నీటిపారుదల
ఇ. విద్యుత్ ఎఫ్. టెలిఫోన్
జి. పాఠశాల విద్య హెచ్. వైద్యం
1) జి, హెచ్ 2) జి, ఇ
3) సి, డి 4) ఎ, జి, హెచ్

26. **ఏ పంచవర్ష ప్రణాళికలో విదేశీ వనరులను ఎక్కువగా ఉపయోగించారు?**
1) 1 2) 2
3) 3 4) 4

27. **కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
ఎ. సూచనాత్మక ప్రణాళిక వికేంద్రీకృత నిర్వహణ సూత్రంపై ఆధారపడింది
బి. సూచనాత్మక ప్రణాళికలు 8వ ప్రణాళిక నుంచి అమల్లోకి వచ్చాయి
సి. హిందూ వృద్ధి రేటు మొదటిసారి 6వ ప్రణాళికలో చేరింది
డి. హిందూ వృద్ధి రేటును వివరించిన ఆర్థికవేత్త ప్రొ. రాజ్‌కృష్ణ
1) ఎ, సి 2) సి, డి
3) ఎ, బి, సి 4) అన్నీ సరైనవే

28. **బడ్జెట్ లోటు, ద్రవ్యోల్బణం, మాంద్యం, రుణభారం మొదలైన వాటి వల్ల ఏర్పడిన తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని భారతదేశం ఎదుర్కొన్న సమయంలో ఏ పంచవర్ష ప్రణాళికను ఆమోదించారు?**
1) 8వ 2) 9వ
3) 4వ 4) 6వ

29. **రోలింగ్ ప్రణాళికను వెనుకబడిన దేశాలకు సూచించింది ఎవరు?**
1) రోడాన్ 2) లెవిస్
3) నర్క్సే 4) గున్నార్ మిర్డాల్

30. **భారతదేశంలో ఇంక్లూజివ్ వృద్ధి ఉద్దేశం ఏ పంచవర్ష ప్రణాళికలో ఉంది?**
1) 1 2) 8వ
3) 10వ 4) 11వ

31. **కింది సందర్భంలో భారతదేశం న్యాయంలో వృద్ధిని సాధించడానికి ప్రణాళిక రచనను చేపట్టింది?**
ఎ. పాకిస్థాన్ నుంచి లక్షల మంది కాందిశీకులు వచ్చినప్పుడు
బి. 1950లో భారతదేశాన్ని సార్వభౌమ, ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా ప్రకటించినప్పుడు
సి. వ్యవసాయ ఉత్పత్తి వృద్ధి తగ్గినప్పుడు
డి. భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చినప్పుడు

32. **ఏ ప్రణాళిక కాలంలో గాడ్గిల్ విధానం రూపొందించారు?**
1) 4వ 2) 3వ
3) 5వ 4) 2వ

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-2, | 2-3, | 3-3, | 4-1, |
| 5-3, | 6-4, | 7-4, | 8-3, |
| 9-1, | 10-2, | 11-1, | 12-3, |
| 13-4, | 14-3, | 15-4, | 16-4, |
| 17-3, | 18-3, | 19-4, | 20-4, |
| 21-3, | 22-3, | 23-1, | 24-4, |
| 25-1, | 26-3, | 27-4, | 28-1, |
| 29-4, | 30-4, | 31-2, | 32-1. |

**పన్నాల శ్రవణ్ కుమార్**
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ,
9866709280
హైదరాబాద్

